


# మనం

చిత్తూరు | తిరుపతి

మంగళవారం 14 ఏప్రిల్ 2026

4 పేజీలు





# స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి : స్వర్ణ నారావారిపల్లె అభివృద్ధి నమూనాను ఆదర్శంగా తీసుకొని, స్వర్ణ చంద్రగిరి ప్రాంతాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో, స్వర్ణ చంద్రగిరి అభివృద్ధి అంశంపై తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, స్వర్ణ చంద్రగిరి ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి సుశీల దేవి మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నూతన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, చిరుధాన్యాల సాగుపై రైతులను ఆకర్షిస్తూ పీఎండీఎస్ కిట్లను అందించాలని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పాల ఉత్పత్తి అభివృద్ధి, రైతు బజార్ల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.ఉద్యానవన రంగంలో మామిడి తోటల అభివృద్ధికి మ్యాంగో ఫ్రూట్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రగిరి పరిధిలోని చెరువులను గుర్తించి, మత్స్యకారులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా రంగంలో డిజిటల్ ఎడ్యుకేషన్ ను బలోపేతం చేయాలని, పాఠశాలలలో పెండింగ్ లో పనులను సమర్థవంతంగా అమలు చేయాలని, 'మనబడి – మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఇంప్రూవ్ మెంట్ ప్యానెల్ లు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, యోగా తరగతులు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్వర్ణ చంద్రగిరిలో ప్రతి ఇంటికి రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందించాల్సిందిగా చెప్పారు. పశువైద్య అధికారులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. గేదెలు, ఎద్దులు, మేకలు, గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. అలాగే కీటకనాశన మందులు పంపిణీ చేసి పశువులను వ్యాధుల నుండి రక్షించే చర్యలు చేపట్టాలన్నారు.పశుసంవర్థక శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, బీమా సదుపాయాలపై రైతులకు వివరాలు తెలియ చేయాలన్నారు. ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. శిబిరంలో పాల్గొన్న రైతులు పశువుల సంరక్షణకు సంబంధించిన సందేహాలను నిపుణులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో పాటు రైతులకు ఉపయోగకరమైన సమాచారం అందించాలని తెలిపారు. సంజీవని ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని, ఏబిహెచ్ఏ (ABHA) నమోదును 100% పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పోషణ్ 2.0 పథకంపై అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఎంపీడీవోలు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఒక్కరికీ ఆధార్, జనన ధృవపత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ఎన్ ఆర్ ఈజీఎస్ కింద స్వర్ణ చంద్రగిరి అభివృద్ధికి సంబంధించిన పనులను పూర్తి చేయాలని, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అన్ని శాఖ ల వారు అందరూ సమన్వయంతో వారికి కేటాయించిన విధులను నిర్దేశించిన సమయంలోపల పూర్తి చేయాలని సూచించారు. అనంతరం భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నారీ శక్తి వందన సమ్మేళనానికి సంబంధించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రసంగిస్తున్న సందేశాన్ని వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో డి ఈ ఓ కుమార్, సి పి ఓ రాజశేఖర్, డ్వామా పి డి శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.1.01 కోట్లు విరాళం

తిరుమల, ఏప్రిల్ 13,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన వర్మ స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1,01,01,116 విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ఎండీ అల్లూరి వర్మ శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.




## సేవా కార్యక్రమాలపై టీడీపీ నేతలతో సమీక్షించిన ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13,మనం న్యూస్: నియోజకవర్గ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారంటీడీపీ ముఖ్య నేతలు కార్యకర్తలతోఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా ఏప్రిల్ 15న చేపట్టబోయే సేవా కార్యక్రమాలను విజయవంతం చేయడంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ యువతకు ఉపాధినిచ్చే మెగా జాబ్ మేళా, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే టిడ్కో ఇళ్ల పంపిణీ, ప్రతిష్టాత్మక ఉచిత కంటి, నొప్పి నివారణ వైద్య శిబిరాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ప్రజలకు సమాచారం అందించి, లబ్ధిదారులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలని కోరారు . ప్రజల సేవలో నిరంతరం తపిస్తూ, నాన్నగారి ఆశయాల బాటలో శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని అయన టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనున్న
# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్

- క్రీడా ప్రాంగణాలను ప్రారంభించనున్న మంత్రి
- కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్






తిరుపతి,ఏప్రిల్ 13,మనం న్యూస్: రాష్ట్ర విద్యా, సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేష్ ఏప్రిల్ 14 మరియు 15 తేదీలలో జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ చంద్రగిరి ఎం ఎల్ ఏ పులివర్తి నానితో కలసి సోమవారం పరిశీలించారు. జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర విద్యా, సాంకేతిక శాఖ మంత్రి ఏప్రిల్ 14 న రాత్రి 7.40 గం. లకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని తిరుపతి లో రాత్రి బస చేస్తారన్నారు. రెండవ రోజు ఉదయం 9.15 లకు తిరుపతి గొల్లవాని గుంట లోని ఎన్ టి ఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం ఉదయం 10.40 గం.లకు చంద్రగిరి లోని నూతన మండల పరిషత్ కార్యాలయ భవనం మరియు నారా రామమూర్తి నాయుడు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభిస్తారన్నారు. తదుపరి మద్యాహ్నం 01 గం.కు రామా నాయుడు కళ్యాణ మండపంలో రాజకీయ పార్టీ సమావేశంలో పాల్గొని సా.5.00 గం.లకు నెల్లూరు బయల్దేరి వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా తిరుపతి గొల్లవాణి 0గుంట లోని నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణము, చంద్రగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఇండోర్ స్టేడియం, రామానాయుడు కళ్యాణ మండపంలను జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, ఏ ఎస్పి రవి మనోహరాచారి, జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి శశిధర్, తుడా సెక్రటరీ శ్రీకాంత్, తహసిల్దార్ సురేష్ బాబు, తుడా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, శాప్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## లగేజీ కౌంటర్ లో భక్తుల నుండి డబ్బులు వసూలు చేసిన వ్యక్తి విధుల నుండి తొలగింపు

తిరుమల, ఏప్రిల్ 13,మనం న్యూస్:తిరుమల లోని లగేజీ సెంటర్ లో నరసింహారెడ్డి అనే వ్యక్తి భక్తుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ దృష్టికి వచ్చింది.సదరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని విధుల నుండి తొలగించడం జరిగింది.టీటీడీ లగేజీ డిపాజిట్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. భక్తులెవ్వరూ తమ లగేజీ కోసం డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని టీటీడీ తెలియజేస్తోంది.నిబంధనలను అతిక్రమించి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే విజిలెన్స్ కంట్రోల్ నెంబర్ : 9866898630 కు ఫిర్యాదు చేయాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేయడమైనది.

# ఉడాన్ లక్ష్యాలకు విరుద్ధంగా విమాన చార్జీలు

- తిరుపతి ఎంపీ గురుమూర్తి
- విమాన చార్జీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.
- కేంద్ర విమానయానా శాఖా మంత్రికి లేఖ



తిరుపతి ఏప్రిల్ 13 మనం న్యూస్ : హైదరాబాద్, తిరుపతి మార్గంలో విమాన చార్జీల పెంపుపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన విమాన చార్జీల అంశంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ఎంపీ లేఖ రాశారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు తిరుపతి విమానాశ్రయం ద్వారా ప్రయాణిస్తారని, అందువల్ల ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ ఎప్పటికప్పుడు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ 3400 నుంచి 7000 వేలు, హైదరాబాద్ నుంచి ముంబైకి 3500 నుంచి 6000, ఆలాగే బెంగళూరు, చెన్నై వంటి ఇతర నగరాలకు వెళ్లే విమాన టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయని, హైదరాబాద్, తిరుపతి మార్గంలో మాత్రం రూ.6,000 నుంచి రూ.9,500 వరకు సాధారణంగా ఉండటం, కొన్నిసార్లు రూ.14,500 వరకు పెరగడం భక్తులకు, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు మరియు వృద్ధులకు భారంగా మారిందని పేర్కొన్నారు. గతంలో తక్కువగా ఉన్న విమాన చార్జీలు ప్రస్తుతం అసాధారణంగా పెరగడం ఆందోళనకరమని అన్నారు.తిరుపతి విమానాశ్రయం ద్వారా 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఈ మార్గంలో 11,84,355 మంది ప్రయాణికులు 13,367 విమాన సర్వీసుల ద్వారా ప్రయాణించినట్లు, 2026 మార్చి నెలలో మాత్రమే 864 విమాన సర్వీసుల ద్వారా 88,405 మంది ప్రయాణించినట్లు ఎంపీ వివరించారు. రోజుకు సగటున 16 నుంచి 17 విమానాలు నడుస్తున్నప్పటికీ టికెట్ ధరలు తగ్గకపోవడం విచారకరమని తెలిపారు. పెద్ద సామర్థ్యమున్న విమానాల సంఖ్య తగ్గి, చిన్న విమానాలను ఎక్కువగా వినియోగించడం వల్ల సీట్ల సంఖ్య తగ్గి ధరలు పెరుగుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఉడాన్ పథకం ఉద్దేశ్యం సాధారణ ప్రజలకు తక్కువ ధరలో విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తేవడమే అయినప్పటికీ, ప్రస్తుతం ఈ మార్గంలో ఉన్న పరిస్థితి ఆ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తిరుపతి దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో ఇక్కడికి వచ్చే భక్తుల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని విమాన టికెట్ ధరలను సమీక్షించి సవరించాలని, ముఖ్యంగా పీక్ సమయాల్లో ధరలను నియంత్రించాలని, విమానాల సంఖ్యను పెంచాలని, ఎక్కువ సీట్లు ఉన్న పెద్ద విమానాలను వినియోగించేందుకు సంబంధిత ఎయిర్ లైన్స్ కు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర మంత్రికి లేఖ రాశారు.




## ఈ నెల 16 నుండి ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు నిర్వహించాలి.

- కమిషనర్ ఎన్.మౌర్య.

ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు దక్కించుకున్న అందరూ ఈ నెల 16నుండి దుకాణాలు నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారికి సోమవారం సాయంత్రం కమిషనర్ తాళాలు అందించి దుకాణాల నిర్వహణ నియమాలను తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈట్ స్ట్రీట్ నందు దుకాణాలు పొందిన అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించాలని తెలిపారు. మీకు కేటాయించిన ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. 24గంటలు సిసి కెమెరాల నిఘా ఉంటుందని తెలిపా రు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



## చౌడేపల్లి గంగ జాతర తరువాత మంగళవారం బుధవారంచిట్టిరెడ్డిపల్లిలో ప్రారంభమైన గంగ జాతర సంబరాలు.

చౌడేపల్లి ఏప్రిల్ 13 మనం న్యూస్: చౌడేపల్లి పరిధిలోని చిట్టిరెడ్డిపల్లి లో సోమవారం గంగ జాతర సంబరాలు ప్రారంభమయ్యాయి ఈనెల 13 నుంచి 15 వరకు గ్రామంలో నడివీధి గంగమ్మ జాతరను నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ మేరకు కుప్పాల రంగస్వామి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షం నందు పలు పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు గణపతి హోమం శాంతి హోమం గ్రామదేవతలకు విశేష పూజలు అనంతరం మహిళలచే గంగరాజు పై జల పాలాభిషేకాలు నిర్వహించారు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు కలిశారు తీసుకుని వచ్చి అమ్మవారి చెంత విశేష పూజలు పాల్గొన్నారు అనంతరం నిర్వాహకులు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు



## సోమలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం వైభవంగా కుంభాభిషేకం

సోమల ఏప్రిల్ 13 మనం న్యూస్ :సోమలలో స్వయంభు గా వెలసిన శ్రీ పార్వతి దేవి సమేత స్వయంబేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ఆలయ ధర్మకర్తలు సోమశేఖర్ రాయల్ నరేంద్ర బాబు రాయల్ మరియు బాబు రాయల్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు ఉదయం అభిషేకం రాత్రి పార్వతిదేవి సమేత స్వయంబేశ్వరస్వామి ఊరేగింపు ఉభయ దారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ గ్రామంలో మొదటిరోజు కుంభాభిషేక పూజల నిర్వహించి అనంతరం ధోజారోహణం చేశారు. ఈ కార్యక్రమానికి రామ్మూర్తి స్వామి విద్యా స్వామి లు పౌరోహితం నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## సమాజ నిర్మాణానికి స్త్రీ శక్తి మూలం



పుత్తూరు ఏప్రిల్ 13 మనం న్యూస్: సమాజ నిర్మాణానికి స్త్రీ శక్తి పునాది వంటిదని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో స్త్రీ శక్తి అనేటటువంటి కార్యక్రమాన్ని కళాశాల ఉమన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ 2023లో భారత ప్రభుత్వం లోక సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో 33% రిజర్వేషన్లు మహిళలకు కేటాయించే నారీ శక్తి వందన్ చట్టం ను తెచ్చారని, ఈ చట్టం 2029 నుండి అమల్లోకి వస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు..1951 నుండి రాజకీయాల్లో స్త్రీల ప్రాతినిధ్యం క్రమంగా పెరుగుతోందని ప్రస్తుతం 15% మహిళల ప్రాతినిధ్యం ఉన్నారని, 2029 నుండి వందన్ చట్టం ప్రకారం 33% రిజర్వేషన్ మహిళలకు కేటాయిస్తారని తెలిపారు. నారీ శక్తి మహిళా రిజర్వేషన్ చట్టం గురించి జరిగిన ఉపన్యాసం పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. కళాశాల స్త్రీ సాధికార సంస్థ కన్వీనర్ డాక్టర్ కందేరి శ్రీదేవి విద్యార్థినుల చేత స్త్రీ శక్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కం దేరి శ్రీదేవి,, డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ వి.వాసవి,,డాక్టర్ ఎం. షర్మిల, డాక్టర్ పి. గాయత్రి, శ్రీమతి పద్మావతి, డాక్టర్ పి. వరలక్ష్మి, డాక్టర్ సుజల స్వప్న స్మిత, శ్రీమతి గౌరీ తదితర మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు

## నీటిని పొదుపుగా వాడుకుందాం!

- రాబోయే తరానికి నీరు ఎంతో అవసరం!





పూతలపట్టు ఏప్రిల్ 13 మనం న్యూస్: నీటిని పొదుపుగా వాడుకుందాం రాబోయే తరానికి నీరు చాలా అవసరం ఉందని ప్రతి నీటిబొట్టును పొదుపు చేయండి అంటూ క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ రీజినల్ హెడ్ వసుంధర కోరారు సోమవారం ఆకనాంబట్టలో మినీరాల్ వాటర్ ప్లాంటును క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ రీజినల్ హెడ్ వసుంధర ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూత్రాగు నీటిని ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని అన్నారు తిరుమల హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ హెడ్ వసుంధర వారి సహాయంతో ఆకనాబట్టలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే తరానికి నీరు చాలా అవసరం నీటిని ఇప్పటినుండి మనం పొదుపుగా వాడుకుంటే నీటి సమస్య ఎక్కువ రాదన్నారు ప్రతి ఒక్కరుబాధ్యత వహించి నీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ తిరు మల హైవేస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ నాగరాజు అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ ఇం జనీర్ చందు సువర్ణ కుమార మాజీ సర్పంచ్ ఎంఎస్ మనీ గ్రామ పెద్దలు రవి. మనీ . శ్రీరాములు విశ్రాంతి బిఎస్ఎఫ్ గంగాధరం సెక్యూరిటీ గంగాధరం. చల్ల ముత్తు. జ్యోత నాగేంద్ర .త్యాగరాజులు ప్రసాద్ రంజిత్.శివ. పూర్ణ తదితరులు పాల్గొన్నారు

## నూతన తాసిల్దారుగా చంద్రబాబు నాయుడు



పిచ్చాటూరు ఏప్రిల్ 13 మనం న్యూస్ : నూతన తాసిల్దారుగా చంద్రబాబు నాయుడు సోమవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తాసిల్దార్ గా పనిచేస్తున్న టీవీ సుబ్రహ్మణ్యం శ్రీ కాళహస్తి బదిలీ కావడంతో ఏర్పడిన ఖాళీ స్థానంలో నాగలాపురం డిటి గా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు ఎమ్మార్వో ఎఫ్ ఎ సి గా నియమితులు అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనను వెంటనే పలువురు రాజకీయ నాయకులు చాలు వాళ్తో సన్మానించారు. సత్యవేడు టిడిపి ఏసి సెల్ అధ్యక్షుడు అరుణ్ ప్రకాష్, పాత్రికేయులతో కలిసి వెళ్లి తాసిల్దార్ ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్య లు పరిష్కరిస్తానన్నారు. అలాగే మండలంలో జరుగుతున్న రెవెన్యూ రీసర్వే పకట్బందీగా నిర్వహించి ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు శ్రమిస్తానన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు నాగభూషణం నాయుడు, సెల్వం, ఇళయరాజా, రఘు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు .

# పూతలపట్టులో విజిలెన్స్ అధికారులు మెరుపు దాడి!

- అక్రమంగా నిల్వ ఉన్న నాలుగు సిలిండర్లు స్వాధీనం:!



పూతలపట్టు ఏప్రిల్ 13 ( మనం న్యూస్): పూతలపట్టులో విజిలెన్స్ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం పలు దుకాణాలపైమెరుపు దాడి చేశారు తిరపతి ఎన్ఫోర్స్మెంట్ నిఘా అధికారి కరిముల్లా అధికారి ఆదేశాల మేరకు పూతలపట్టు లోపలు దుకాణాలను విజిలెన్స్ ఎస్సై వెంకటర మణ స్థానికరై వీఆర్వో నాగేంద్ర ను వెంటబెట్టు కుని పూతలపట్టు బజారు వీధిలోని దుకాణాలను తనిఖీ చేశారు అక్రమంగా నిలువ ఉంచిన రెండు దుకాణదారులపై దాడి చేసి నాలుగు సిలిండర్ల సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు విజిలెన్స్ అధికారి దుకాణాలు తనిఖీ చేస్తుండగా పలువురు దుకాణ దారులు దుకాణాలను మూసుకొని వెళ్ళిపోయారు పూతల పట్టులో అక్రమంగా సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అధిక మొత్తానికి అమ్మి సొమ్ము చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అందువల్లనే దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు విజిలెన్స్ ఎస్ఐ వెంకటరమణ తెలిపారు గృహ వినియోగం ఉపయోగించే సిలిండర్లను పలువురు దుకాణదారులు దుకాణాలలో వాడుతున్నట్లు తెలిసింది అన్నావ్ వినియోగదారులు గ్యాస్ బుక్ చేసుకున్నప్పటికీ ఓటిపి రాకుండా ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కటున్నారని వచ్చే సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్మడం చాలా నేరమని ఆయన తెలిపారు అదేవిధంగా పాకాల చిత్తూరు ఉన్న ఏజెన్సీల ద్వారా పూతలపట్టుకు సిలిండర్ సరఫరా జరుగుతూ ఉందని అయితే పలువురు సిలిండర్ వాహనదారులు బ్లాక్ లో సిలిండర్లో అమ్ముకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలియజేశారు బ్లాక్ మార్కెట్లో సిలిండర్ నమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు స్థానిక వీఆర్వో నాగేంద్ర సమక్షంలో నాలుగు సిలిండర్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని తీసుకెళ్లారు

# మండల పార్టీ అధ్యక్షులు ధరణి నాయుడు జన్మదిన వేడుకలు

- గ్రామ గ్రామాన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు
- బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా భాను సంచులు కలుస్తూ కేక్ కట్ చేస్తూ జన్మదిన జరుపుకున్న టిడిపి నాయకుడు



బంగారుపాలెం ఫిబ్రవరి 13 మనం న్యూస్ పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు డైనమిక్ హీరో ఎన్ పి ధరణి నాయుడు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. గౌరవాధ్యక్షులు ఎంపీ జయప్రకాశ్ . ఎన్ఆర్ఐ విక్రం. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బెంగళూరు చెన్నై తాతగారు మీదుగా కేజీ సత్రం. చికురుపల్లి. గుండ్ల కట్మించి. బంగారుపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. తమకుప్పం. తుమ్మపాలెం. నల్లగాడు. ఈచినేరుపల్లి. ఎగువ రాగిమనిపెంట. దిగువ రాయమని పెంట. టేకు మంద. మొగిలి. మొగిలి వారి పల్లి. బంగారు పాల్యం. తగ్గువారి పల్లి. ఎద్దుల వారి పల్లి. ఇందిరమ్మ కాలనీ. కాటప్ప గారి పల్లి. తేజ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఎన్. పి. ధరణి నాయుడు జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి. ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపన రోగులకు పాలు పనులు పమిడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కష్ట ఇన్చార్జిలో మోహన్ నాయుడు. రమేష్ నాయుడు. మనీ. భాస్కర్.. బియ్యాల కండిగా సుబ్రహ్మణ్యం నాయుడు. సుధాకర్ నాయుడు. రాగి మనిపెంట . టిడిపి నాయకులు. రాదన్న. జనార్ధన్ గౌడు. బుస నాగరాజా. రమేష్. పాల్గొని పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### పారిశ్రామిక, రవాణా హబ్ గా రేణిగుంట..

# ప్రత్యేక నియోజకవర్గమే ప్రగతికి బాట!

- ప్రత్యేక నియోజకవర్గమే ప్రగతికి బాట!...
- యువ నాయకుడు ఎంజీ రెడ్డి....



రేణిగుంట మనం ఏప్రిల్ 13: రేణిగుంట పట్టణం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతూ, భవిష్యత్తులో కీలక కేంద్రంగా ఎదగగల సామర్థ్యం ఉన్న ప్రాంతమని పట్టణ యువ నాయకుడు ఎంజీ రెడ్డి తెలిపారు. ఇక్కడ ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రముఖ రైల్వే జంక్షన్, అలాగే విస్తరిస్తున్న పారిశ్రామిక మండలి కారణంగా ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. రవాణా, పారిశ్రామిక మరియు వాణిజ్య రంగాల్లో ఉన్న ఈ బలమైన మౌలిక వసతులు రేణిగుంటను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని అన్నారు. అదేవిధంగా రేణిగుంట పరిసర ప్రాంతాల్లో సాంకేతిక మరియు వైద్య కళాశాలలు విస్తృతంగా ఉండటం వల్ల విద్యా, ఆరోగ్య రంగాల్లో కూడా ఈ ప్రాంతం వేగంగా పురోగమిస్తోందని తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన అవకాశాలు, సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు.ముఖ్యంగా రేణిగుంటలో పెరుగుతున్న జనాభాను అధికారులు ప్రత్యేకంగా పరిగణన లోకి తీసుకోవాలని ఆయన కోరారు. విస్తరిస్తున్న నగరీకరణ దృష్ట్యా ఈ ప్రాంతానికి ప్రత్యేక పరిపాలనా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో, రేణిగుంటను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని అర్హతలు ఈ ప్రాంతానికి ఉన్నాయని, అధికారులు దీనిపై సమగ్రంగా పరిశీలన జరపాలని విజ్ఞప్తి చేశారు.ఎంజీ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే జంక్షన్, పారిశ్రామిక మండలితో పాటు విద్యా, వైద్య రంగాల్లో ఉన్న వసతులు, పెరుగుతున్న జనాభా వంటి అంశాలన్నీ రేణిగుంటను స్వతంత్ర నియోజకవర్గంగా మార్చడానికి తగిన కారణాలని స్పష్టం చేశారు. తగిన గుర్తింపు, పరిపాలనా దృష్టి ఉంటే ఈ ప్రాంత అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

### పీజేఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న

# ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వి. ఎం థామస్

- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





వెదురు కుప్పం, మనం న్యూస్ ఏప్రిల్ 13: వెదురు కుప్పం మండలం కేంద్రంలో సమస్యల పరిష్కారంలో అల స్వత్వం వద్దు అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వెదురు కుప్పం,యమ్ పి డి ఓ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన పి జి ఆర్ యస్ కార్యక్రమం అమల లో భాగంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్, వి.యమ్ థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెదురు కుప్పం లో రెవెన్యూ సమస్యలు అధిక మొత్తంలో ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిందిగా తెలిపారు.ఈ మండలంలో అధిక శాతం రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారనిమేము ఆదాయం చెల్లించాం, కానీ ట్రాన్స్ ఫార్మర్ అందలేదు" అని ఎలాంటి సమస్యలు అందిస్తున్నారని తెలుస్తోంది. ఈ పెద్ద సంఖ్యలో అభ్యర్థనలు రావడం అసాధారణం. వెంటనే సీఎం తో సంప్రదించి, 40 ట్రాన్స్ ఫార్మర్ల ప్రత్యేక మంజూరు. పొందాము. కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపదలచు కున్నాం.ప్రస్తుత ప్రభుత్వం సమగ్ర, వ్యవస్థాగతంగా ప్రజల ప్రయోజనాల కోసం చట్టబద్ధంగా చర్యలు చేపడుతుంది. తహసీల్దార్ మరియు వర్గాధికారులు కాస్త వేగంగా, బాధ్యతాయుతంగా పని చేయటం ద్వారా మరిన్ని సమస్యలను త్వరగా పరిష్కరించవచ్చు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పి.జి.ఆర్ యస్ కార్యక్రమానికి మూడు నెలలుగా అర్జీల తాకిడి తగ్గి మొఖం పట్టిందన్నారు. మండలాలలో ఎవరెవరు దగ్గర ఫైల్ పెండింగ్లో ఉన్నాయనేది ఎమ్మార్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించుకుని వాటి నివేదికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

విఆర్ఓ, కార్యదర్శులు తమ గ్రామ స్థాయిలో పారదర్శ కంగా, పక్షపాతం లేకుండా సమస్యలను పరిష్కరించా లని, గతంలో జరిగిన లోపాలు ఉండకూడదని సూచించారు. చిన్న సమస్యలను స్థాయిలోనే పరిష్కరించ గలిగితే పెద్ద సమస్యలు రాక ముందే నియంత్రించవచ్చు అని పేర్కొన్నారు. అదేవిధంగా రెవిన్యూ 35, సర్వే సెటిల్ మెంట్స్ 77, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 9, విద్యుత్ శాఖ 7, యుపిఎస్ ఆర్టీసీ 3, అనిమల్ హస్బండ్రీ 3, పంచాయతీరాజ్ 3, గృహ నిర్మాణ శాఖ 3, వాటర్ రిసోర్స్ 2, రూరల్ హోటల్ సప్లై ఇంజనీరింగ్ 2, వంతులు 1, కాలేజీయేట్ ఎడ్యుకేషనల్ 1, ట్రెజరీస్ అకౌంట్స్ 1, ఫారెస్ట్ 1, షెడ్యూల్ కార్పొరేషన్ 1, మునిసిపల్ అడ్మిషన్ 1, పెన్షన్ 6 వివిధ అంతల నుండి వచ్చిన జిల్లా కలెక్టర్ ఏవో కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి, గంగాధర్ నెల్లూరు నియోజక వర్గం యూవత అధ్యక్షులు గురుసాల కిషన్ చందు,మండల సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, బట్టే చాణక్య ప్రతాప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15న చాగంటి చే భగవన్నామ వైభవ ప్రవచనం

- తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి



తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్ 13 మనం న్యూస్ : ఏప్రిల్ 15న బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర రావు చే భగవన్నామ వైభవము అనే అంశంపై ప్రవచనం ను తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి సహకారంతో ఈనెల 15వ తేదీన బుధవారం స్థానిక మహతి కళాక్షేత్రంలో భగవన్నామ వైభవము అనే కార్యక్రమాన్ని తిరుపతి ఫిలిం సిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు . సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమం తిరుపతి మహతి కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందన్నారు. స్థానికులందరూ ఈ సదవకాశాన్ని స్థానికులందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి సి ఆర్ కె శేషగిరిరావు, అధ్యక్షులు వైఎస్ బాబు, ఎడిటర్ షేక్ గుల్జార్ గౌస్, అనసూయ,కే జీకే ఫౌండేషన్ కే గిరిధర్ కుమార్, ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, యు ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత NDA కూటమితోనే సాధ్యం- తిరుపతి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13,మనం న్యూస్:దశాబ్దాల నిరీక్షణ తర్వాత, దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు చారిత్రాత్మక నిర్ణయం లభించింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో 2023లో ప్రవేశపెట్టిన నారి శక్తి వందన్ అధినీయం ద్వారా మహిళల సాధికారతకు కొత్త దారులు తెరవబడ్డాయి.లోక్ సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం కేవలం ఒక చట్ట పరమైన మార్పు మాత్రమే కాకుండా, ఎన్నో సంవత్సరాలుగా మహిళలు ఎదురుచూస్తున్న ఆశలకు న్యాయం చేసిన చర్యగా భావించబడుతోంది.ఈ నిర్ణయం ద్వారా దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరుగుతుందని, సమానత్వానికి దారితీసే కీలక అడుగుగా ఇది నిలుస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రజ్ఞశ్రీ మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.

## రేణిగుంట మండలంలో రెవెన్యూ సారథిగా జి. శ్యామ్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ... నూతన తహసిల్దారుకు ఘన స్వాగతం




రేణిగుంట, మనం ఏప్రిల్ 13: తిరుపతి జిల్లా రేణిగుంట మండల తహసిల్దారుగా జి. శ్యామ్ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మండల రెవెన్యూ యంత్రాంగం, వివిధ సంఘాల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందిస్తానని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆర్.ఎస్.డి.టి దిలీప్, మండల సర్వేయర్ కరుణాకర్, శ్రీకాళహస్తి డివిజన్ విఆర్ఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. శంకర్, రేణిగుంట మండల విఆర్ఓ అధ్యక్షులు బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమంత్ ఉన్నారు. అలాగే కె. సుబ్రహ్మణ్యం, నలిని, రామ్మూర్తి, విఆర్ఓ దిలీప్, కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు మరియు పలువురు ప్రజా ప్రతిని ధులు నూతన తహసిల్దారుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేణిగుంటలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ – రంగంలోకి దిగిన అర్బన్ సీఐ జయచంద్ర



రేణిగుంటమనం ఏప్రిల్ 13: శ్రీనివాస కాలేజీ వద్ద బ్రిడ్జి మూసివేతతో రేణిగుంటలో తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గమైన సంత గేటు వద్ద వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.బ్రిడ్జి మూసివేత మే 12 వరకు కొనసాగనున్న నేపథ్యంలో, సంత మార్గంలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా రైల్వే గేట్ పడిన సమయంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతుండటంతో, సీఐ జయచంద్ర స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని సమీక్షించారు.సంత గేటు వద్ద మరియు మలుపుల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అదనపు పోలీస్ సిబ్బందిని మరియు హోంగార్డులను నియమించారు.రైల్వే గేట్ తీసిన వెంటనే వాహనాలు ఒకదాని వెనుక ఒకటి క్రమపద్ధతిలో వెళ్లేలా చూస్తూ, ఓవర్‌టేక్ చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా సీఐ జయచంద్ర మాట్లాడుతూ.. బ్రిడ్జి పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రద్దీ సమయంలో సంయమనంతో వ్యవహరించడం ద్వారా ఇబ్బందులను అధిగమించవచ్చని ఆయన సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్.. విద్యాసంస్థ వాహనం నడిపిన డ్రైవర్‌కు కోర్టు కఠిన శిక్ష.




రేణిగుంట మనం ఏప్రిల్ 13: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు, న్యాయస్థానం ఉక్కుపాదం మోపుతున్నాయి. మద్యం సేవించి వాహనం నడిపిన ఒక యువకుడికి తిరుపతిలోని స్పెషల్ జేఎస్సీఎం కోర్టు కఠిన శిక్ష విధిస్తూ సోమవారం తీర్పునిచ్చింది.వడమాలపేట మండలం, టి.సి. అగ్రహారం గ్రామానికి చెందిన మునేంద్ర (25), తండ్రి బి. భాస్కర్ రెడ్డి, మద్యం సేవించి ఎన్.ఆర్.ఐ. విద్యాసంస్థల వాహనం నడుపుతూ గాజులమండ్యం పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుడిపై ఎం.వి. చట్టం సెక్షన్ 185(ఎ) కింద కేసు నమోదు చేసిన పోలీసులు, సోమవారం (13.04.2026) నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.విచారణ సందర్భంగా నిందితుడు తన నేరాన్ని అంగీకరించడంతో, గౌరవ న్యాయమూర్తి 275 BNSS సెక్షన్ కింద నిందితుడికి 14 రోజుల సాధారణ జైలు శిక్ష (13.04.2026 నుండి 26.04.2026 వరకు) విధించారు. జైలు శిక్షతో పాటు రూ. 10,000/- (పది వేల రూపాయలు) జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలతో పాటు అమాయక ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా గాజులమండ్యం పోలీసులు హెచ్చరించారు.




## మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు... ఎస్సై ధర్మారెడ్డి హెచ్చరిక

రేణిగుంట: పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో మైనర్లు విచ్చలవిడిగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్ డ్రైవింగ్ వల్ల కేవలం వారి ప్రాణాలకే కాకుండా, ఇతర పాదచారులకు కూడా ముప్పు పొంచి ఉందని ఆయన స్పష్టం చేశారు.తనిఖీల్లో భాగంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వయసు నిండకుండా వారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని ఎస్సై సూచించారు. "మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలను ప్రమాదంలో పడేయకండి" అని తల్లిదండ్రులను కోరారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వాహన యజమానులైన తల్లిదండ్రులపైనే కేసులు నమోదు చేస్తామని ఆయన తేల్చి చెప్పారు.రేణిగుంటలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనదారులు సంయమనం పాటించాలని, హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

## వరసిద్ధిని దర్శించుకున్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి



పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 13 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని సోమవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, ఈ కార్య క్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు జిల్లా కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించిన పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13, మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరున్ని అనుపమ చక్రవర్తి, పాట్నా హైకోర్టు జడ్జి, సోమవారం నాడు కుటుంబ సమేతంగా దర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి, రాహు-కేతు పూజలు, అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపిర్వో రవి, స్థానిక కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించిన ఎంఎల్సీ గ్రీష్మ



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13, మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరున్ని గ్రీష్మ,కావలి ఎంఎల్సీ, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి సాదర స్వాగతం పలికి, అంతరాలయ దర్శనం,వేద ఆశీర్వచనం ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపిర్వో రవి పాల్గొన్నారు.

## శ్రీ మృత్యుంజయ స్వామివారికి ప్రత్యేక అభిషేక సేవలు



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 13,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వరుని ఆలయ ఆవరణంలో గల మృత్యుంజయ స్వామికి సోమవారాన్ని పురస్కరించుకొని వేద పండితులు ఆధ్వర్యంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామివారిని వీభూది, కుంకుమ,గంధము,నారికేల, జలము,తేనే, పంచామృతాలతో అభిషేకించారు.తదుపరి స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.స్వామి వారు అత్యంత ఆకర్షితుడై భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పుర ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న:సుగుణమ్మ .

- తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు-పానబాకలక్ష్మి: కార్యదర్శి రేవతి .

తిరుపతి ఏప్రిల్ 13 మనం న్యూస్ : తిరుపతి అవిలాల లో నూతనంగా నిర్మిస్తున్న తిరుపతి జిల్లా పార్లమెంట్ కార్యాలయాన్ని ,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి , కార్యదర్శి రేవతి , లతో తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మన్నూరు సుగుణమ్మ, , కలసి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులకు ఉన్న విద్యావకాశాల గురించి చర్చించారు

- మేఘాలయ పార్లమెంట్సభ్యులు సాలెంగ్ ఎ. సంగ్మా మరియు నాగాలాండ్ పార్లమెంట్ సభ్యులు, పిసిసి అధ్యక్షులుసుపోంగ్మెరెన్ జమీర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్-చైర్మన్ సునీల్ రాజ్




కుప్పం ఏప్రిల్13 మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్-చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్, మేఘాలయ పార్లమెంట్ సభ్యులు సాలెంగ్ ఎ. సంగ్మా మరియు నాగాలాండ్ పార్లమెంట్ సభ్యులు, పిసిసి అధ్యక్షులు సుపోంగ్మెరెన్ జమీర్ లను గౌరవపూర్వకంగా న్యూఢిల్లీలోని వారి కార్యాలయంలో వారిని కలిశారు.ఈ సమావేశంలో, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులకు ఉన్న విద్యావకాశాల గురించి చర్చించారు. విద్యా రంగంలో 25 ఏళ్ల ఘనమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నందుకు కుప్పం ఇంజనీరింగ్ కళాశాలను ఆ ఇద్దరు గౌరవనీయ పార్లమెంట్ సభ్యులు అభినందించారు.డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ ఆ ఇద్దరు గౌరవనీయ ఎంపీలను సత్కరించి, వారికి కళాశాల ప్రాస్పెక్టస్ ను అందజేశారు.

## మీ భద్రత మా బాధ్యత కార్యక్రమం అవగాహన కార్యక్రమం




శాంతిపురం మండలం ఏప్రిల్ 13 మనం న్యూస్: చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, కుప్పం డీఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో,సోమవారం శాంతిపురం మండలం కడపల్లి కేజీబీవీ పాఠశాలలో మీ భద్రత మా బాధ్యత అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కుప్పం రూరల్ సీఐ జే. మల్లేష్ యాదవ్, ఎస్ ఐ ఐ. నరేష్ మరియు రాళ్ళబూదుగూరు పి.ఎస్ సిబ్బంది సమన్వయం చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ,సైబర్ క్రైమ్, ధైర్యస్పర్శ,డ్రగ్స్ వినియోగం వాటి దుష్పరిణామాలు,ఆన్లైన్ మోసాలు, ఫోక్సో చట్టం,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ఇతర భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శక్తి టీమ్స్, మహిళా పోలీసులు మరియు చిత్తూరు మహిళా స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ఖాళీ గోనె సంచుల సేకరణకు ఈ-టెండర్ల ఆహ్వానం

తిరుపతి(టిటిడి), ఏప్రిల్ 13,మనం న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వారి ఆలయం మరియు ఇతర అనుబంధ ఆలయాలలో 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31వ తేదీ వరకు వినియోగించిన ఖాళీ గోనె సంచుల సేకరణకు ఆసక్తి గల వ్యక్తులు మ రియు సంస్థల నుండి ఈ-టెండర్లు ఆహ్వానిస్తుంది.టెండర్ లో పాల్గొనదలచిన వారు ఈ-కొనుగోలు పోర్టల్ ద్వారా రూ.75,000/- (EMD) చెల్లించి తమ దరఖాస్తులను ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 5 గం.లలోపు సమర్పించాలి.పూర్తి వివరాలకు వెబ్ సైట్ ల లో గానీ, కార్యాలయ సమయాల్లో తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం జ న ర ల్ మేనేజ ర్ (వేలం) ఫోన్ నెంబర్ 0877- 2264429 లో గానీ సంప్రదించగలరు......

## స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి.

- కమిషనర్ ఎన్. మౌర్య.




నగరపాలక సంస్థ పరిధిలోని గొల్లవాణిగుంట లోని క్రికెట్ స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గొల్లవాణిగుంటలో ఏర్పాటు చేసిన క్రికెట్ స్టేడియం, పరిసరాలను సోమవారం మధ్యాహ్నం ఇంజినీరింగ్, ఆరోగ్య శాఖ విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేడియం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు ఏర్పాటు చేసి అందంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ,శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.



## ప్రజా పోరాటానికి విజయం పద్మా నగర్ కు శ్మశాన వాటిక మంజూరు

రేణిగుంట, మనంఏప్రిల్ 13: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం, జి.పాళ్యం పంచాయతీ పరిధిలోని పద్మా నగర్ ప్రజల 35 ఏళ్ల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. గ్రామం ఏర్పడినప్పటి నుండి సరైన శ్మశాన వాటిక లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరంతర పోరాటం నేడు ఫలించింది.

పోరాట నేపథ్యం: పద్మా నగర్ లో సుమారు 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలు, ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్జునవాడ శ్మశాన వాటికకు వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా కమ్యూనిస్ట్ పార్టీ నేతృత్వంలో స్థానిక ప్రజలు సంఘంగా ఏర్పడి అనేక ధర్నాలు, పోరాటాలు నిర్వహించారు.

**ఒక ఎకరా భూమి మంజూరు**

ప్రజా గొంతుకను వినిపిస్తూ చేసిన ఈ పోరాటానికి ప్రభుత్వం దిగివచ్చింది. పద్మా నగర్ గ్రామస్తుల కోసం ప్రత్యేకంగా **ఒక ఎకరా భూమిని శ్మశాన వాటిక కోసం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది.

**గ్రామస్తుల హర్షం**

తమ గ్రామానికి ప్రత్యేక శ్మశాన వాటిక మంజూరు కావడం పట్ల పద్మా నగర్ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయం కేవలం కమ్యూనిస్ట్ పార్టీ పోరాట పటిమ వల్లే సాధ్యమైందని, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని ఈ సంఘటన నిరూపించిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ధన్యవాదాలు మరియు విన్నపం: గౌరవనీయులైన *ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారికి* మరియు *రెవెన్యూ డిపార్ట్ మెంట్ అధికారులకు* పద్మా నగర్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా, ప్రభుత్వం కేటాయించిన ఈ ఒక ఎకరా భూమిని తక్షణమే **పద్మా నగర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి, మా గ్రామానికి పూర్తిస్థాయిలో కేటాయించాలని సవినయంగా కోరుతున్నాము. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పద్మా నగర్ ప్రజలు మరియు సిపిఐ (CPI) వైయస్ మణి కార్తీక్ సెల్వా అమ్ములు రసూల్ శివగామి అమ్ములు మనీ విక్రమ్ హరికృష్ణ లక్ష్మీ మరియు పద్మా నగర్ స్థానిక ప్రజలు

## ప్రకృతి వ్యవసాయ విధానంపై శిక్షణా తరగతులు



వికోట, ఏప్రిల్ 13: ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్ర సిబ్బంది సీఆర్పీ, ఐసీఆర్పీ , ఎంటీఎస్ ,స్టాఫ్ రైతు భరోసా కేంద్రం లకు సంబంధించి సుద్దుల కుప్పం గ్రామంలో రైతు సేవ కేంద్రంలో శిక్షణ నిర్వహించారు. ముఖ్యంగా ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫామింగ్ విధానం ఫైవ్ ఇయర్ మోడల్ ,హాఫ్ మూన్ మోడల్ ,డ్రాట్ ప్రూఫ్ మోడల్ ,ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ వంటి వివిధ పద్ధతులను మాస్టర్ ట్రైనర్ అయినటువంటి వినాయకం మరియు విజయమ్మ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో జరిగింది. రైతులు మేలైన ప్రకృతి సేద్య విధానాలను అవలంబిస్తే భూమి, నీరు, సంరక్షణతో పాటు ఆరోగ్యకరమైన పంట సాగుకు తద్వారా సహజసిద్ధమైన ఆహారం లభిస్తుందని సూచించారు. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో పైలెట్ ప్రాజెక్టు కింద అమలుపరుస్తున్నామని , దేశ స్థాయిలో ప్రధానమంత్రి నేచురల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ స్కీమ్ ప్రవేశపెట్టి రైతులకు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం ద్వారా భూసారం కాపాడటం, వివిధ కషాయాల ద్వారా పంటల్లో ఉన్న చీడపీడల నివారణకు సహకరించే పద్ధతులను వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రసన్న ఈ శిక్షణలో పాల్గొని సలహాలు ,సూచనలు అందజేశారు. సెరికల్చర్ కిషోర్ మాట్లాడుతూ సెరికల్చర్ స్కీమ్లు వివరాలు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి అప్పోజి ,శిక్షణ సిబ్బంది పడిగలకుప్పం గ్రామాన్ని క్షేత్ర సందర్శన చేసి ఫైవ్ ఇయర్ మోడల్ ,మామిడిలో అంతర సాగు జీవామృతం తయారీ ప్రత్యక్షంగా రైతు అమలు చేస్తున్న విధానాన్ని ఏపీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది సహకారంతో నాణ్యమైన పంట విధానాన్ని ప్రత్యక్షంగా రైతులకు వివరించారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- -చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ విభాగమైన మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితా రాజు



వికోట, ఏప్రిల్ 13 :దేశ రాజకీయ చరిత్రలో చారిత్రాత్మక మార్పుకు నాంది పలుకుతూ, పార్లమెంట్ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం (మూడో వంతు) సీట్లు కేటాయించే నారీశక్తి వందన్ అదినియమ్ (మహిళా రిజర్వేషన్ బిల్లు) ఆమోదం పొందబోనున్న విషయం మనకు తెలిసిందే.కేంద్ర ప్రభుత్వంచే "నారీశక్తి వందన్ అదినియమ్" అని పేరుతో పిలవబడే ఈ చట్టం ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు మరియు ఢిల్లీ అసెంబ్లీలో మహిళలకు 33% సీట్లు రిజర్వ్ చేయబడతాయి. రిజర్వేషన్ల కాలపరిమితి 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటాయి.ఈ రిజర్వేషన్లు నియోజకవర్గాల పునర్విభజన మరియు జనాభా గణన తర్వాత అమలులోకి వస్తాయి.ఈ కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ విభాగమైన మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితా రాజు వికోట బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరూ 9667173333 చరవాణి సంఖ్యకు మిస్డ్ కాల్ ఇచ్చి మహిళల సాధికారతకు తోడ్పడే ఈ బిల్లుకు మద్దతు తెలపాలని కోరారు.సబ్ కా సాత్...సబ్ కా వికాస్ అనే నినాదంతో అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న ఘనత ఎన్డీయే-కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు సోమశేఖర్ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటికో వ్యాపార వేత్త తయారు కావాలి

- ఏపియం. మునెయ్య.



బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 13,మనం న్యూస్.ఇంటికో వ్యాపార వేత్త తయారు కావాలని ఏపియం. మునెయ్య అన్నారు.మండల వెలుగు కార్యాలయం లో విఓఏ లకు, ఈ_నారీ లకు, సి.ఆర్.పి.లకు వార్షిక ఋణ, జీవనోపాధుల ప్రణాళిక 2026-2027 పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపియం మునెయ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రతి సంఘంలో సభ్యురాలు వారీగా సిఐయఫ్, ఉన్నతి, స్త్రీ నిధి, బ్యాంక్ రుణాలు లో ఏఏ లోన్స్ పొందటానికి వారికి అర్హత ఉన్నది, ఏ నెలలో ఏ లోన్ ద్వారా ఎలాంటి జీవనోపాధులు ఏర్పాటు చేసుకొంటారు అనేది యాప్ ద్వారా సేకరించడమే కాకుండా ముఖ్యమంత్రి ఆశయం ఒక కుటుంబంలో ఒక వ్యాపార వేత్త తయారు కావాలన్నారు. ఈ సాధనలో భాగంగా ఈ సంవత్సరం రాష్ట్రం మొత్తంలో ఐదు లక్షల మంది మహిళా వ్యాపార వేత్తలు కావాలని నిర్దేశించడం జరిగిందన్నారు.ఆ ప్రకారం ప్రతి గ్రామ సంఘం లో కనీసం 20 మందిని గుర్తించి ఇంటికో వ్యాపార వేత్త తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని. ఆ ప్రకారం వారికి అర్హత కలిగిన రుణాలు పొందేలా చేయడం జరుగుతుందన్నారు. మొబైల్ బుక్ కీపింగ్ ప్రతి సభ్యురాలు ముఖ ఆధారిత చిత్రం నమోదు తో గ్రూప్ మీటింగ్స్ 100శాతం పారదర్శకంగా జరుగుతాయన్నారు. సిఐఎఫ్, స్త్రీ నిధి నగదు రహిత లావాదేవీలు చేయడం వల్ల నిధులు మళ్లింపు, దుర్వినియోగం జరగకుండా అరికట్ట వచ్చని తెలిపారు. స్త్రీ నిధి మేనేజర్ వనజ మాట్లాడుతూ గత సంవత్సరం లో స్త్రీ నిధి లోన్స్ మంజూరు రికవరీ లో 100శాతం మీ అందరి సహకారంతో చేశామని, అలాగే ఈ ఆర్థిక సంవత్సరం లో కూడా స్త్రీ నిధి టార్గెట్ 16.80 కోట్లు మంజూరు చేయడమే కాకుండా రికవరీ కూడా 100శాతం చేయాలని సభ్యులు జీవనోపాధులు ఏర్పాటు చేసుకుంటేనే రికవరీ సులభంగా ఉంటుందని తెలియ జేశారు. కార్యక్రమంలో సీసీ లు పయని, వెంకటరత్నం, జీవ, అకౌంటెంట్ హిమగిరిజ పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్సిటీకి వన్నెతెచ్చిన 'అశ్వ 2కె26' వేడుక

- విద్యార్థులు అంతర్జాతీయంగా ఎదగాలి
- మిట్స్ లో కొత్తగా డాన్స్, మ్యూజిక్ తరగతులు
- మిట్స్ యూనివర్సిటీ ఛాన్స్ లర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి



కురబలకోట, ఏప్రిల్ 13, మనం న్యూస్ :మదనపల్లె సమీపంలో అంగళ్లు లోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ నందు అశ్వ 2కె26- జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ విజయోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ & ఛాన్సలర్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేవలం విజయోత్సవ సభ మాత్రమే కాకుండా విద్యార్థి నాయకత్వాన్ని గుర్తించే వేడుక అని అన్నారు . విద్యార్థులు తమ నాయకత్వం, ప్రతిభ, సామర్థ్యాన్ని చాటిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఒక నాయకుడిగా నిలిచారని, ప్రతి సవాలును ఒక అవకాశంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రంగంలోనూ ఎదగాలని, ఐఐఎం బెంగళూరు, ఐఐటీ తిరుపతి వంటి సంస్థల్లో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించి, ప్లేస్ మెంట్ టీమ్ లు, స్పోర్ట్స్ టీమ్ లు వంటి కార్యకలాపాల్లో రెండవ సంవత్సరం నుంచే చురుకుగా పాల్గొనాలని సూచించారు. మిట్స్ యూనివర్సిటీ అవసరమైన సహకారం, వనరులు అందించేందుకు సిద్ధంగా ఉందని, విద్యార్థులు ముందుకు వచ్చి నాయకత్వాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ నాయకులేనని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కలిసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, వారి సహకారంతో అందరిని ఉత్సాహపరచడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. టీమ్ స్పిరిట్ అనేది ప్రతి విద్యార్థిలోనూ ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని అన్నారు. అలాగే మిట్స్ యూనివర్సిటీ నందు మ్యూజిక్, డ్యాన్స్ తరగతులను ప్రారంభించనున్నట్లు ప్రకటిస్తూ, ఆసక్తి ఉన్నవారు తమ రెజ్యూమ్ ను రిజిస్ట్రార్ కు పంపాలని ఆహ్వానించారు. ప్రో ఛాన్సలర్ యెన్ ద్వారకనాథ్,వీసీ యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, కన్వీనర్ డాక్టర్ కమల్ బాషా, కో-కన్వీనర్ వై ప్రదీప్ కుమార్, ప్రెసిడెంట్ హర్షవర్ధన్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జయరాం రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి మహిళా రిజర్వేషన్.

- స్త్రీశక్తి కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్.




సత్యవేడు, ఏప్రిల్ 13,మనం న్యూస్: నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికే మహిళా రిజర్వేషన్ ప్రవేశపెట్టినట్లు సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ చెప్పారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత,ఎన్ఎస్ఎస్ విభాగం హోన్న,ఓ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్త్రీశక్తి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం (మూడింట ఒక వంతు) సీట్లను రిజర్వ్ చేసే చారిత్రాత్మక చట్టమన్నారు.2023 సెప్టెంబర్ లో పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందిందన్నారు.15 ఏళ్ల పాటు అమరలో ఉండే ఈ బిల్లులో ఎస్సీ ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు.మహిళా రిజర్వేషన్ వల్ల చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు.మహిళలకు రిజర్వ్ చేయబడిన సీట్లు ప్రతి డీలిమిటేషన్ తర్వాత రొటేషన్ చేయబడతాయన్నారు.తద్వారా రాజకీయాల్లో లింగ సమానత్వాన్ని సాధించవచ్చును అన్నారు.ఈ బిల్లు వల్ల 2029 నాటికి పార్లమెంటు మరియు అసెంబ్లీలలో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన వివరించారు.తదనంతరం మహిళా రిజర్వేషన్కు మద్దతుగా తీర్మానం చేశారు.మహిళా సాధికారత ప్రతిబింబించే పాటను విద్యార్థులు పాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రవిశంకర్, వెంకటేశ్వర్లు,ఎం హరిప్రసాద్,మురళీమోహన్, సుధాకర్,ఈశ్వరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించడానికే పోషణ పక్వాడ





రామచంద్రాపురం: చిన్న పిల్లలలో చోటు చేసుకుంటున్న పోషకాహార లోపాన్ని అధిగమించటానికి ప్రభుత్వం పోషణ పక్వాడాను నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మనీలా అన్నారు.సోమవారం రామచంద్రాపురం ఎస్టి కాలనీలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులతో ఎనిమిదవ పోషణ పక్కవాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోషకాహారం తో కూడిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి 1 మార్కండేయ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల శారీరక మానసిక ఎదగ ఎదుగుదల పైన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ ఎదుగుదలకు ముఖ్యంగా పౌష్టిక ఆహారం అందించాల్సిన విషయాన్ని తెలియజేశారు.తల్లి శిశు పోషణ ముఖ్యంగా 0-3 వయసుగల పిల్లల మెదడు అభివృద్ధి, స్క్రీన్ టైం తగ్గింపు, 3-6 సంవత్సరాల పిల్లల ఆట ఆధారిత విద్య బోధన వంటి విషయాలను ఎంఈఓ వివరించారు.పిల్లలను వివరాలను ఆధార్ జనన ధ్రువీకరణ పత్రం మూలంగా తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలు విద్యాశాఖ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జగదీష్, వీఆర్వో ఝాన్సీ, రామచంద్రాపురం క్లస్టర్ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు,తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి మండల కన్వీనర్ ఎన్.పి.ధరణి పుట్టినరోజు వేడుకలు



బంగారుపాలెం ఏప్రిల్ 13: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షుడు ఎన్.పి.ధరణి ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా మొగిల్లీశ్వర స్వామివారిని అలాగే శ్రీకాణిపాకం వినయకస్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం బంగారుపాళ్యం మండలంలోని కె.జి.సత్రం, తుంబకుప్పం, మొగిలి,రాగిమానుపెంట,బంగారుపాళ్యం క్లస్టర్ ల పరిధిలో ఉన్న పంచాయతీ పరిధిలోని ప్రజలు ఘన స్వాగతం పలికి భారీ కేక్ కట్ చేశారు.ముందుగా మహాసముద్రం టోల్ గెట్ నుండి భారీగా కారు ర్యాలీ నిర్వహించారు.మండలంలో గ్రామగ్రామాన మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం ప్రతి క్లస్టర్ పరిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, టిడిపి మండల గౌరవాధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడు,ఎన్.పి. జయచంద్ర నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.